
https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 08
• అక్షర సమరానికి నాంది..
ఖమ్మం | భద్రాద్రి | కొత్తగూడెం
శనివారం / మే 06 / 2023
https://vijayamdaily.com





- ముగుస్తున్న వేసవికాలం
- ఆందోళన వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు
- అర్ధాకలి బతుకుని ఈడుస్తున్న మత్స్యకారులు
- కాగితాలకే పరిమితం అయిన ప్రతిపాదనలు
- కంటితుడుపుగా హామీలు ఇస్తున్నా ప్రజాప్రతినిధులు

# వెంగళారావు సాగర్ ప్రాజెక్టుపై ఇంకా ఎంతకాలం నిర్లక్ష్యం



➤ వివరాలు 04లో..



**బొగ్గుల శివనాగిరెడ్డి చంద్రుగొండ మే 5 (విజయం న్యూస్):**

రైతే రాజు,దేశానికి అన్నం పెట్టే రైతన్న సంతోషం కోసం రాష్ట్ర సర్కార్ విశేష కృషి చేస్తుందని, ప్రతి రాజకీయ పార్టీ ప్రకటనలకు,వాగ్దానాలకు కై పరిమితమవుతున్నాయి. ప్రతి రాజకీయ పార్టీ కూడా రైతుల కోసం ఎక్కడలేని విధంగా వారి కోసం సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, వ్యవసాయాన్ని పండగలా గా మార్చాము అని ప్రతి రాజకీయ పార్టీ సొంత డోలు కొట్టుకుంటున్నారు. వివరాల్లోకెళ్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండ మండల ప్రధాన సాగునీరు వనరులైనా సీతయి గూడెం వెంగళ రావు సాగర్ ప్రాజెక్ట్ సుమారు నాలుగు దశాబ్దాల క్రితం నిర్మించబడింది. ఈ ప్రాజెక్టు కింద చంద్రుగొండ, దామరచర్ల, సీతాయిగూడెం, ఇమ్మడి రామయ్య బంజర్, తిప్పన పల్లి, మహమ్మద్ నగర్, అయ్యన్నపాలెం, గ్రామాలకు చెందిన రైతులు కుడి, ఎడమ కాలువల కింద అధికారికంగా 2200 వేల ఎకరాలలు సాగు చేయాల్సి ఉండగా 3000 ఎకరాలులో ఈ ప్రాజెక్టు కింద ప్రధానంగా రైతులు వరి పంట ఎక్కువ సేద్యం చేస్తున్నారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టాం..



- జిల్లాలో 234 కొనుగోలు కేంద్రాలకు గాను 222 కేంద్రాలను ఏర్పాటు చేశాం
- 127 కొనుగోలు కేంద్రాల ద్వారా 3860 మంది రైతుల నుంచి 36,442.040 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించాం
- 213 మంది రైతులకు రూ.3,38,54,832లను రైతుల ఖాతాలో జమచేశాం
- రైతులెవ్వరు ఆధైర్య పడోద్దు
- రైతుల వద్ద నుంచి కొనుగోలు చేసిన ధాన్యాన్ని మిల్లర్లకు తరలించాలి
- సమీక్ష సమావేశంలో అధికారులకు సూచించిన జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ 2లో..

# ఖమ్మంలో ఉద్రిక్తత

- కాంగ్రెస్ కార్యాలయంను ముట్టడించే ప్రయత్నం చేసిన భజరంగ్ దళ్
- ప్రతిఘటించిన కాంగ్రెస్ నేతలు
- పలువురు బీజేపీ నేతల అరెస్ట్
- కాంగ్రెస్, బిజెపి కార్యాలయం ముందు పోలీసుల బందోబస్తు



**(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)**

ఖమ్మం నడిబొడ్డున ఉన్న జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంను బీజేపీ నేతలు ముట్ట డించే ప్రయత్నం చేశారు. భజరంగ్ దళ్ ను కర్నాటక రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారం రాగా నే భజరంగ్ దల్‌ను రద్దు చేస్తామని 2లో..

# ఖమ్మంలో ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి..**

మానిఫెస్టోలో పొందపర్చగా, ఆ విషయంపై తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ కార్యాలయాన్ని ముట్టడి చేసే ప్రయత్నం చేశారు. దీంతో ముందుగాను అప్రమత్తమైన పోలీసులు బీజేపీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అయితే బీజేపీ నాయకులు, కాగ్రెస్ పార్టీ కార్యాలయంను ముట్టించమే ప్రయత్నం చేస్తుంటే, అందుకు ఎదురుగా కాంగ్రెస్ నాయకులు ఆఫీస్ ఎదురుగా వచ్చి నినాదాలు చేశారు. బీజేపీ నేతలను నిలువరించేందుకు జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గప్రసాద్, రాష్ట్ర కిసాన్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి, ఖమ్మం నగర కమిటీ అధ్యక్షుడు ఎండీ.జావిద్, యువజన సంఘ జిల్లా అధ్యక్షుడు సంతోష్, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, వడ్డె నారాయణ రావు తదితరులు కర్రలకు జెండాలతో వాళ్లను ప్రతిఘటించేందుకు ప్రయత్నం చేశారు. కాంగ్రెస్ కార్యాలయం వద్దకు వెళ్లేందుకు బిజెపి శ్రేణులు ప్రయత్నం చేశారు. దస్తుగా బిజెపి కార్యాలయం ముందు పోలీసుల బందోబస్తు నిర్వహించారు.

## రోజంతా ఉత్కంఠత

భజరంగ్ దల్ ను రద్దు చేస్తామని కర్నాటక రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మ్యాన్ ఫెస్ట్ లో ముద్రించారని బీజేపీ నేత బండి సంజయ్ ఆదేశాలు మేరకు ఉమ్మడి ఖమ్మం వ్యాప్తంగా బీజేపీ నాయకులు కాంగ్రెస్ కార్యాలయం ముట్టడి చేసే ప్రయత్నం చేశారు. దీంతో అప్రమత్తమైన టౌన్ పోలీసులు వచ్చిన వాళ్లను వచ్చినట్లే అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు పంపించారు. అయితే విడతలవారీగా బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వైపు దూసుకోస్తుండా పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ నేతలు కూడా ప్రతిఘటించేందుకు ప్రయత్నించడంతో రోజంతా ఉత్కంఠ నేలకొంది. ఏం జరుగుతుందే మోనని పోలీసులు కొంత టెన్షన్ పడ్డారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి నున్న రవికుమార్, చావా కిరణ్, డాక్టర్ శీలం పాపారావు, విద్యాసాగర్ రావు, రుద్ర ప్రదీప్, జ్వాలా గౌడ్, మంద సరస్వతి, నల్ల మాస సుగుణ, చంటి, కోటేశ్వరరావు, జంపన్న, ప్రసాదరావు, కుంకుమళ్ళ, మృత్యుంజయరావు, తదితరులున్నారు.



## జీళ్లచెరువులో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

**(కూసుమంచి-విజయంన్యూస్)**

కూసుమంచి మండలం పరిధిలోని జీళ్ళచెరువు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కత్తి శ్యామ్ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మోకులగుంజ బజార్లో కత్తిశ్యామ్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి హాజరైన కత్తిశ్యామ్ కేక్ కట్ చేయగా, పార్టీ నాయకులు స్వీట్ ను అందించి శుభాకాంక్షలు తెలిపారు. మరిన్ని పుట్టిన రోజు వేడుకలు చేసుకోవాలని అకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పెంద్ర అంజయ్య, అయితగాని రంగయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఐతగాని నాగేశ్వరరావు, మద్దెల ఉపేందర్, ఐతగాని రంగయ్య, అంబాల వీరభద్రం, రామనాధం, దంతాల శ్రీనివాస్, కాసాని వెంకన్న, యువజన కాంగ్రెస్ పాలేరు డివిజన్ ప్రధాన కార్యదర్శి ఐతగాని ప్రభాకర్, ఐతగాని పుల్లయ్య, నాగరాజు, కిషోర్, రేవంత్ రెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్ష, కార్యదర్శులు కొండా ప్రసాద్, గుమ్మడెల్లి నరేష్, సురబీ అయోధ్య, గుమ్మడెల్లి వీరబాబు, ఐతగాని బసవయ్య, పెంద్ర హరీష్, గుండమాల వీరయ్య, సీపీఎం పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు గోపే జానికిరాములు తదితరులు హాజరైయ్యారు.

# ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టాం

ఖమ్మం, మే 5(విజయం న్యూస్):

2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఏరోజుకారోజు దిగుమతి చేసుకోవాలని మిల్లర్లు, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ ఆదేశించారు. శుక్రవారం ఐడిఓసి సమావేశ మందిరంలో మిల్లుల బాధ్యులు, పౌరసరఫరాల, సహకార, ఐ.కె.పి, మార్కెటింగ్ శాఖ అధికారులతో ధాన్య కొనుగోళ్లపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా ధాన్యం కొనుగోలుకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. జిల్లాలో 234 కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేపట్టి, ఇప్పటి వరకు 222 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రారంభించిన కొనుగోలు కేంద్రాల్లో 127 కొనుగోలు కేంద్రాల ద్వారా 3860 మంది రైతుల నుండి 36442.040 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడం జరిగిందని, 213 మంది రైతులకు రూ. 3,38,54,832 లు వారి ఖాతాలకు నేరుగా చెల్లింపులు చేయడం జరిగిందన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని వెంటనే సంబంధిత రైస్ మిల్లర్లు దిగుమతి చేసుకోవాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులకు గురిచేయకుండా అధికారులు పర్యవేక్షించాలన్నారు. తరుగు పేరిట రైతులను ఇబ్బంది పెట్టవద్దని ఆయన తెలిపారు. ధాన్యం దిగుమతికి కేటాయించిన వాహనాలను నిరంతరం అందుబాటులో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోలు ద్వారా కమీషన్ లబ్ధిపొందుతున్నందున కేంద్రాల భాధ్యులు కేంద్రాల్లో టార్పాలిన్లు, నీడకు షామియానా, గన్నీబ్యాగులు తదితర మౌలిక సదుపాయాల కల్పన చేయాలన్నారు. మిల్లర్లు కొనుగోలు కేంద్రాల బాధ్యులు రైతులకు తొద్పడుతున్నాం అనే భావన కాకుండా వారి నుండే ఆదాయం పొందుతున్నందున భాధ్యతగా వ్యవహరించి రైతులకు సహకరించాలన్నారు. ఎఫ్‌సిఐ ద్వారా అదనపు గోదాములు, స్టేట్ వేరింగ్‌హౌస్ గోదాముల లీజుకు చర్యలు చేపడుతున్నట్లు ఆయన అన్నారు. రైతులు ఎఫ్.ఏ.క్యూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని తాల్ లేకుండా చూడాలని, తేమశాతం ఆమోదానికి మించి ఉండకుండా చూడాలని, నాణ్యమైన ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తేవాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో డి.సి.ఎం.ఎస్ చైర్మన్ రాయల వెంకట శేషగిరిరావు, డి.సి.సి.బి చైర్మన్ కూరాకుల నాగభూషణం, రైతుబంధు జిల్లా అధ్యక్షులు నల్లమల్ల వెంకటేశ్వరరావు, అదనపు కలెక్టర్ ఎన్. మధుసూదన్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి రాజేందర్, జిల్లా మేనేజర్ సోములు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి నాగరాజు, వ్యవసాయ శాఖ అధికారిణి విజయనిర్మల, జిల్లా రవాణా శాఖ అధికారి టి. కిషన్‌రావు, జిల్లా సహకార అధికారిణి విజయ కుమారి, జిల్లా ఉద్యానవన అధికారిణి అనసూయ, సంబంధిత శాఖల అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొమ్మారాజేశ్వరరావు, మిల్లర్లు తదితరులు పాల్గొన్నారు.



# ఈ నెల 8న 'ఛలో సరూర్ నగర్'




- **యువతకు భరోసా ఇవ్వనున్నప్రియాంకగాంధీ**
- **నిరుద్యోగ యువత భారీగా తరలిరావాలి**
- **విలేకర్ల సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల**
- **రైతులను మోసం చేసిన ఏ ప్రభుత్వం బతకలేదు: అన్వేష్ రెడ్డి**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఈనెల 8న సరూర్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున నిరుద్యోగ ర్యాలీ చేపట్టబోతుందని, ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ముఖ్యఅతిథిగా హాజరువుతున్నారని, ఈ కార్యక్రమానికి యువత భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న విచిత్ర పరిస్థితులు,నిరుద్యోగ సమస్యలు,పేపర్ లీకేజీ లకు వ్యతిరేకంగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు చేస్తున్న పోరాటానికి మద్దతుగా ఈనెల మే 8 న హైదరాబాద్ సరూర్ నగర్ పాల్గొంటున్నారని తెలిపారు. నిరుద్యోగ నిరసన సభకు ఖమ్మం నుండి భారీగా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, నిరుద్యోగులు, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు అందరూ భారీగా సభకు హాజరు కావాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ కోరారు. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు జరిగిందే నీళు ్ళ,నిధులు,నియామకాల కోసం జరిగింది అలాంటి రాష్ట్రంలో నేడు నియామకాలు చెప్పటడం లేదు. రిటైర్మెంట్ ఏజ్ పెంచడం వలన నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోతున్నారు,లేక లేక పెట్టిన పోస్టులకు జరిగిన పరీక్షలు అన్ని పేపర్ లీకేజీ తో లోపభూయిష్టంగా వ్యవస్థను తయారు చేశారు అందుకు కాంగ్రెస్ చేసే పోరాటానికి ఈనెల 8 న సరూర్ నగర్ లో జరిగే ప్రియాంకా గాంధీ సభకు భారీగా కదలిరండి సభను విజయవంతం చేయాలని కోరారు....ఖమ్మం సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో అనేక పరీక్షలు లీకేజీ జరిగాయి,ఎంసెట్,ఇంటర్,ఇప్పుడు ఈ ఉద్యోగ నియామకాల పరీక్షలు కూడా లీకేజీ జరిగినాయి వీటి వెనక ప్రభుత్వ పెద్దల అస్తం ఉన్నది అని సిటీ కాంగ్రెస్ అధ్యక్షుడు మహ్మద్ జావేద్ అన్నారు అందుకు జిల్లా నుండి పెద్ద ఎత్తున సరూర్ నగర్ మైదానంలో జరుగు ప్రియాంకా గాంధీ సభకు హాజరు కావాలని కోరారు.. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ, పీసీసీ ఉపాధ్యక్షులు పొట్ల నాగేశ్వరరావు, పీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరావు, పుచ్చకాయల వీరభద్రం, వడ్డే నారాయణరావు, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ కన్వీనర్ దానియేలు, నగర ఓబీసీ సెల్ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, నగర సేవాదళ్ అధ్యక్షులు గౌస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కందుల వీరబాబు,కొప్పుల గోవిందరావు,గద్దం వెంకటయ్య,మారం కరుణాకర్ రెడ్డి తదితరులు హాజరైయ్యారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

## ఎమ్మెల్యే కందాళకు వినతిపత్రాన్ని అందించిన పంచాయతీ కార్యదర్శులు

(కూసుమంచి-విజయం న్యూస్)

పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డిని పాలేరు నియోజకవర్గంలోని పంచాయతీ కార్యదర్శులు కలిసి వినతిపత్రాన్ని అందించారు. గత కొద్ది రోజులుగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే క్రమబద్ధీకరించాలని, పలు సమస్యల పరిష్కారం కోసం సమ్మె చేస్తుండగా, శుక్రవారం ఆ సమస్యలను పరిష్కరించేందుకు సహకరించాలని పంచాయతీ కార్యదర్శులు సంఘం అధ్యక్షుడు అంబాల అంజయ్య ఆధ్వర్యంలో శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలోని పాలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే కందాల ఉపేందర్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు గడిచిన జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు ఉద్యోగ భద్రత లేకపోవడం వల్ల శాంతియుతంగా సమ్మె చేస్తూ మా ఆవేదనను తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ కి తమరి ద్వారా విన్నవించుకుంటున్నామన్నారు. అని జూనియర్



పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యూలర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని, గడిచిన నాలుగు సంవత్సరాలు ప్రొబేషన్ కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. అదే విధంగా ప్రస్తుతం పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ కార్యదర్శులు అందరినీ జేపీఎస్లుగా ప్రమోట్ చేస్తూ పని చేసిన కాలాన్ని ప్రొబేషన్ పీరియడ్ లో భాగంగా పరిగణించి వారిని కూడా రెగ్యులర్ చేయాలని మంత్రికి తెలిపినారు.అందుకు కందల ఉపేందర్ రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ మీ సమస్యను కెసిఆర్ దగ్గరికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ బానోత్ శ్రీనివాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ శేఖర్, జేపీఎస్, ఓపీఎస్ తదితరులు పాల్గొన్నారు.

### తమ్మినేని కలిసి వినతిపత్రాన్ని అందించిన పంచాయతీ కార్యదర్శులు

పాలేరు నియోకవర్గ పరిధిలో ఉన్న నాలుగు మండలాల జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మండల అధ్యక్షులు సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను కలిసి, తమ సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు సహకరించాలని కోరారు. ఈ మేరకు శుక్రవారం తన నివాసంలో కలిసి వినతి పత్రం అందజేశారు. తాము ఉద్యోగం లో చేరి నాలుగు సంత్సరాలు పూర్తి అయిందని తమని రెగ్యులర్ చేసేవిధంగా ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి సమస్యను పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన తమ్మినేని మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శుల సమస్యను స్వయంగా సీఎం కెసిఆర్ ని కలిసి తెలియాచేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వెల్ఫేర్ అసోయేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న రైతులను కాపాడండి

- కొనుగోలు కేంద్రాల్లో ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయండి
- ఆకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకొండి
- ఖమ్మం జాయింట్ కలెక్టర్ నీ కలిసిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ బృందం
- ఆపదలో రాష్ట్ర రైతాంగం, కనికరం లేని ప్రభుత్వం: రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకేట అన్వేష్ రెడ్డి

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ రాష్ట్ర రైతులందరు చాలా ఆపదలో ఉన్నారని, అకాల వర్షానికి పంట మొత్తం ఖారాబైందని, ఆరుగాలం కష్టపడి పనిచేసిన రైతులకు ఒక వైపు వర్షం, మరో వైపు ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలు వల్ల యావత్తు రైతు నష్టపోతున్నారని రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట అన్వేషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పంట నష్టం, ధాన్యం కొనుగలు కేంద్రాలలో పంటను తక్షణమే కొనుగోలు చేయాలని, మక్కాలను బేషరత్తుగా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మదుసూదన్ ను కాంగ్రెస్ నాయకులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. సుమారు గంట పాటు అదనపు కలెక్టర్ మధుసూదన్ కు రైతులు పడుతున్న బాధలను ఆయనకు వివరించారు. నిన్న ఖమ్మం జిల్లాలో వడగండ్ల వాన,గాలి దుమారానికి దెబ్బతిన్న పంటలను తడిసిన కళ్ళాలను పరిశీలించిన రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ బృందం గురువారం జిల్లా జాయింట్ కలెక్టర్ ను కలిసి క్షేత్రంలో ఉన్న



పరిస్థితులను ఆయనకు వివరించారు.. రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకెట అన్వేష్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ పంటలు కల్లాల కు చేరి నేటికీ 25 రోజులు అవుతున్న కూడా ఎక్కడా కూడా కొనుగోలు కేంద్రాలు తెరియలేదన్నారు. క్వింటాలుకు 10 కిలోలు తరుగు ఇస్తేనే కొనుగోలు చేస్తామని కొనుగోలు కేంద్రం వాళ్ళు రైతులకు చెప్పుతున్నారని, తూకం వేయగానే రైతులకు ట్రక్ సిట్ ఇవ్వడం లేదని తెలిపారు. ఇదెక్కడి న్యాయమే అర్థం కావట్లేదని, మొత్తం కొనుగోలు వ్యవస్థను మిల్లర్ల చేతిలో పెట్టి రైతులను నిండా ముంచుతున్నారని ఆరోపించారు. ఇంత జరుగుతున్నా అధికారులు ఏమి పట్టనట్లు వుంటున్నారని ఆరోపించారు. ప్రభుత్వ తీరు చూస్తుంటే రైతులు విసిగిపోయి దళారులకు అమ్ముకునే విధముముగా ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ ఆచరణలో ఇంకా మొదలు పెట్టలేదన్నారు. ఎప్పుడు వర్షం వస్తుందో తెలియని పరిస్థితిలో రైతులు ఆగం అవుతున్నారుని తెలిపారు. ఒక దిక్కు వడగండ్ల వానకు మొక్కజొన్న అంత నెలకొరిగి మొలకలొస్తున్నాయని, ప్రభుత్వం కొనుగోలు మొదలు పెట్టకపోవడం వలన దళారులు రూ.1500 లకే కొంటున్నారని తెలిపారు. మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు ప్రతి గ్రామంలో ఏర్పాటు చేయాలని, ఇప్పటికే రైతులు పెట్టుబడి వ్యయం పెరిగింది అందుకే వేరే ఉరులల్లో ఉన్న కేంద్రాలకు పంటను తరలించే అంత ఖర్చు రైతు పెట్టుకునే స్థితిలో లేరని అన్నారు. మంచిగా ఆరబెట్టిన వరీ పంటను కూడా పది కేజీలు తరుగు అయితేనే కాటా వేస్తాం అని ఏర్రుపాలెం మండలం లో ఇక సొసైటీ అధికారి చెప్పడం చూస్తే అధికారులు కూడా కలిసే రైతులను మోసం చేస్తున్నట్లు ఉన్నట్లుందన్నారు. ఇలాంటి అన్నింటి మీద తగు చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ను రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ బృందం కోరింది. దీంతో రైతుల సమస్యలను పరిష్కరించేందుకు తమ వంతు క్రిషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మహ్మద్ జావెద్, పిసిసి సభ్యులు రాయల నాగేశ్వర రావు, వద్దే నారాయణ రావు,దాసరి డానియల్, కందిమళ్ళ వీరబాబు, కొప్పుల గోవింద రావు, చెన్నారావు, రామారావు తదతరులు ఉన్నారు...



# పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేయాలి

- పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం తెలిపిన కూసుమంచి మండల ఎంపీటీసీ మాదాసు ఉపేందర్

కూసుమంచి, మే 5(విజయం న్యూస్)

పంచాయతీ కార్యదర్శులను రెగ్యులర్ చేయాలని, అందర్నీ జె పీఎస్ లు గా ప్రకటించాలని, విధులలో మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కూసుమంచి మండల ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ శుక్రవారం తమ సంఘీభావం తెలిపారు. దీక్షా శిబిరంలో కూర్చోన్నవారికి మద్దతు తెలిపారు. ఈ సందర్భం మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని మాత్రమే అడుగుతున్నారని,మూడు సంవత్సరాలకే రెగ్యులర్ చేయాల్సింది, ఒక సంవత్సరం పెంచిన వాళ్ళకు రెగ్యులర్ చేయలేకపోయారని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం స్పందించి తక్షణమే పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన కోరికలను తీర్చాలని వారు కోరారు. మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు మీ సమస్యను తీసుకెళ్లి కచ్చితంగా సీఎం కేసీఆర్ తో మాట్లాడే విధంగా ప్రయత్నం చేస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు అంబాల అంజయ్య, ఉపాధ్యక్షుడు టి.కోటయ్య, వి.సృజన, ప్రధాన కార్యదర్శి కె.కిషోర్, కోశాధికారి జి. అనిల్ కుమార్, సంయుక్త కార్యదర్శి ఏ. రంజిత్ కుమార్, రమేష్, నరేష్, తదితరులు హాజరైయ్యారు.

# 7న ఖమ్మంలో మెగా వైద్య శిబిరం

- కాళ్ళల్లో నరాలకు చెందిన వేరికోస్ వెయిన్స్ చికిత్స
- శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో క్యాంపు ఏర్పాటు
- విలేకర్ల సమావేశంలో మేవేన్ మెడికల్ సెంటర్ వైద్యులు మదన్ మోహన్

ఖమ్మం, మే 5(విజయం న్యూస్):

ఈ నెల 7న ఆదివారం ఖమ్మంలోని “శ్రీ వినాయక సూపర్ స్పెషాలిటీ” ఆస్పత్రిలో ‘మెగా వైద్య శిబిరం’ ఏర్పాటు చేసినట్లు హైదరాబాద్ కు చెందిన ‘మేవేన్ మెడికల్ సెంటర్’ వైద్యులు డాక్టర్ మదన్ మోహన్ తెలిపారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో డాక్టర్ మదన్ మోహన్, మార్కెటింగ్ మేనేజర్లు రవి, ఎన్. కుమార్ లు పాల్గొని మాట్లాడారు. కాళ్ళల్లో నరాల బలహీనత, అదేవిధంగా పైల్స్, ఫిషర్స్, ఫిస్టులాకు అడ్వాన్స్ లేజర్ చికిత్సా ఓ.పి. సేవలను అందించనున్నట్లు పేర్కొన్నారు. దురద, మలం మాటి మాటికి రావటం, పూర్తిగా ఒకేసారి రాకపోవటం, మల విసర్జన సమయంలో పేగు లోపల మాంసంలాగ వున్నట్లు అనిపించటం, కడిగినప్పుడు చేతికి మాంసంలా తగలడం, నొప్పిలేకుండా రక్తం స్రావం కావడం, కాళ్ళల్లో వాపు, మంట, కాళ్ళపై నరాలు ఉబ్బటం, నొప్పి, రంగు మారటం, పుండ్లు పడటం, కాళ్ళు బరువెక్కటం, దురద తదితర అంశాలకు చెందినవాటికి నామమాత్రపు ఓ.పి. ఫీజుతో శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ క్యాంపులో ప్రముఖ ఇంటర్వెన్షనల్ రేడియాలజిస్ట్ మేవెన్ మెడికల్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ బాలాజీ పటేల్ కోల, అలాగే పైల్స్, ఫిషర్స్, ఫిస్టులా సేవలకోసం ప్రముఖ సీనియర్ సర్జన్ డాక్టర్ సంజీవ్ సింగ్ యాదవ్ తదితర ప్రముఖ వైద్యులు పాల్గొంటారని తెలిపారు. మేవెన్ మెడికల్ సెంటర్ లో గత 12 సంవత్సరాలుగా వేరికోస్ వెయిన్స్ కు అద్భుతమైన చికిత్స అందిస్తున్నామని, సుమారు 10వేలకు పైగా వేరికోస్ వెయిన్స్ బాధితులకు చికిత్సను అందించటం జరిగిందన్నారు. బాధితులు ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరారు.



## వెంగళరావు సాగర్ ప్రాజెక్టుపై

# ఇంకా ఎంతకాలం నిర్లక్ష్యం



గడిచిన 5 సంవత్సరాల క్రితం మిషన్ కాకతీయ పథకం ద్వారా రూ. సుమారు 5.40 కోట్ల అంచనాతో కట్ట ప్రతిష్ఠత, తూములు, కాల్వల పనులు చేశారు. గత రెండు సంవత్సరాల క్రితం వరద తాకిడి రావడంతో ప్రాజెక్టు కుడి పక్కన ఉన్న అలుగు భారీ ఎత్తున కోతకు గురైంది. ఆ సమయంలో అప్పటి జిల్లా కలెక్టర్ ఎమ్.వి రెడ్డి ప్రాజెక్ట్ ను పరిశీలించి తాత్కాలిక మరమ్మతులు నిమిత్తం రూ.9.50 లక్షల రూపాయలు విడుదల చేసి వరద మళ్లింపు కాల్వ నిర్మించారు . గత ఏడాది ఇప్పటి జిల్లా కలెక్టర్ అనుదీప్ ప్రాజెక్ట్ ను సందర్శించి వరద మళ్లింపు పనులను పరిశీలించారు. ఈ ఏడాది వరద మళ్లింపు కై రూ.9 లక్షలు తాత్కాలిక మరమ్మతుల కోసం మంజూరు చేశారు. ప్రాజెక్ట్ అలుగు పక్కన ఇసుకతో నింపిన బస్తాలు వేయాల్సి ఉండగా మట్టి బస్తాలు వేసి నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు ఉన్నాయి. ప్రతి ఏడాది తాత్కాలిక మరమ్మతుల పేరుతో లక్ష రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని, రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు. ఏటా పెరుగుతున్న వరద తాకిడికి అలుగు భారీగా కోతకు గురవుతుంది. దీంతో ప్రాజెక్ట్ కుచ్చుచుకు పోతుంది. మిషన్ కాకతీయ నిధులతో చేసిన కట్ట ప్రతిష్ఠత కోతకు గురి అవుతూ కాలిబాట గా మారింది. కుడి, ఎడమ కాలవలు అడుగడుగున లీకేజీ అవుతున్నాయి. ప్రాజెక్ట్ పై అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ప్రమాదపు అంచుల్లో మారి రాబోవు రోజుల్లో కనుమరుగయ్యే అవకాశాలు ఉన్నాయి. తాత్కాలికంగా నిర్మించిన మట్టి కట్టడాలు కరిగి పోయి ప్రాజెక్టులోని కలిసిపోతున్నాయి. ప్రాజెక్టు లోతట్టు కోతకు గురై భారీ ఎత్తున గుంతలు ఏర్పడుతున్నాయి.

### ఆందోళనలో వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు

ఆయకట్టు చివరి పొలాలకు సాగు నీరు అందించాల్సిన లక్ష్యం నీరు కారుతుంది. ప్రాజెక్టు పరిస్థితి బాగా లేకపోవడంతో ఆయకట్టు విస్తీర్ణం ప్రతి ఏటా తగ్గిపోతుంది. గత ఏడాది సుమారు 600 ఎకరాల్లో పంట సేద్యం చేయలేదు. మహమ్మద్ నగర్, తిప్పన పల్లి, వెంగళరావు కాలనీ తదితర గ్రామాల్లో సాగునీరు అందక పంటలు వేయలేదని బహిరంగంగా రైతులు అంటున్నారు. రైతులు ప్రాజెక్ట్ దుస్థితిపై ఫిర్యాదు చేయాలి అన్న సంబంధిత శాఖ అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఎవరికి చెప్పాలో అర్థంకాక అయోమయానికి గురవుతున్నారు. ప్రతి ఏడాది పంట చివరి ఈ సమయంలో సాగునీరు అందక ఎండి పోతున్నాయని రైతులు వాపోతున్నారు. కుడి,ఎడమ కాలువలకు చిన్నచిన్న గండ్ల ను తామే మరమ్మతులు చేయించుకుంటున్నామని రైతులు తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు చర్యలు తీసుకొని శాశ్వత మరమ్మతు పనులను చేయించాలని ఆయకట్టు రైతులు కోరుకుంటున్నారు.

### అర్థాకలితో బతుకుని ఈ దుస్తున్నా మన మత్స్యకారులు

ప్రాజెక్టు పైనే ఆధారపడ్డ మత్స్యకారుల జీవనశైలి అర్ధాకలితో గడుపుతున్నారు. ప్రాజెక్టు కింద సొసైటీ ద్వారా 100 కుటుంబాలు పైన చేపల పెంపకం పై కుటుంబ పోషణ చేస్తున్నారు. అలుగు కోతకు గురవడంతో ప్రాజెక్టు లో వేసిన చేపలు వరద ఉధృతి కొట్టుకుపోతున్నాయి అని వారు వాపోతున్నారు. ప్రాజెక్ట్ అడుగు కు శాశ్వత నిర్మాణం చేయకపోవడంతో గత రెండేళ్లుగా తాము చేపల పెంపకం చేయలేకపోతున్నామని తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఉచితంగా చేపల పిల్లలు పంపిణీ చేసింన తమ జీవనాధారానికి ఉపయోగపడటం లేదని వారు తెలిపారు.

### కాగితాలకే పరిమితం అయిన ప్రతిపాదనలు

ప్రాజెక్ట్ అలుకు శాశ్వత నిర్మాణం కోసం ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమయ్యాయి. ఇరిగేషన్ శాఖ రాష్ట్ర చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు ప్రాజెక్ట్ ను సందర్శించి ప్రతిపాదనలు పంపాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ క్రమంలో 5 కోట్లతో పంపిన అంచనాలను, నేడు పెరిగిన ధరల దృష్ట్యా రూ. 25 కోట్లకు చేరింది. ఆయకట్టు రైతులు అధికారులు అడగ్గా రూ.25 కోట్లు ప్రతిపాదనలు పంపామని మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని సమాధానం చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు అని ఆయకట్టు రైతులు అంటున్నారు.

### ముగుస్తున్న వేసవికాలం

ప్రాజెక్టు గురించి ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు వస్తాయని, ఎంతగానో ఆశగా ఎదురుచూసిన ఆయకట్టు రైతులకు చివరకు నిరాశే మిగులుతుంది. ప్రభుత్వం నుండి ఏదైనా ప్రతిపాదనలు వస్తే వర్షాకాలం ప్రారంభ సమయానికి అలుగు పూర్తయిత అన్న ఆశలు చివరికి అడియాశలైపోయాయి.

### కంటితుడుపుగా హామీలు ఇస్తున్న ప్రజాప్రతినిధులు

చంద్రుగొండ మండల పర్యటనకు వచ్చే ప్రజా ప్రతినిధులు ప్రాజెక్టు పరిస్థితిపై చెబుతూ ప్రతిపాదనలు పంపామని, రూ.25 కోట్లు నిధులు మంజూరు అవుతాయని, రైతులకు ఇస్తున్న హామీలు పకటనలకై పరిమితమవుతున్నాయి. ఇటీవల మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే, మంత్రి, పార్లమెంట్ సభ్యులకు రైతులు ప్రాజెక్టు నిర్మాణం పై రైతులు విన్నవించుకున్నారు. ఆ సమయంలో వారు మాట్లాడుతూ ప్రతిపాదనలు పంపామని మంజూరు కాగానే పనులు ప్రారంభిస్తామని సమాధానం చెబుతూ కాలం వెళ్లదీస్తున్నారు అని రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే,ఇరిగేషన్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి ప్రాజెక్ట్ పరిస్థితిపై సమీక్షించాలని రైతులు కోరుకుంటున్నారు.

### నిద్ర వ్యవస్థలో ప్రభుత్వం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న చిన్న కారు రైతులు సాగునీటి పై పండించే ప్రాజెక్టులను గాలికి వదిలేసిందని, అన్నారు. ఇరిగేషన్ డిపార్ట్మెంట్ అధికారులు, సీఎం కేసీఆర్ కట్టే పెద్ద పెద్ద ప్రాజెక్టులై కాకుండా ఇలాంటి మధ్యతరహా ప్రాజెక్టును కూడా మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని, లేనియెడల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని, ఆయకట్టులో ఉన్న ప్రతి రైతుని అందులో భాగం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

**కొడకండ్ల వెంకటరెడ్డి**
**జడ్పిటిసి చంద్రుగొండ)**

### అయ్యా మా రైతుల్ని కొంచెం పట్టించుకోండి..

వెంగళ రావు సాగర్ ప్రాజెక్ట్ పనీటిరు అధ్వానంగా ఉందని అధికారులకు ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించుకోవడం లేదు అలుగు కోతకు గురై సాగునీరు వృధాగా పోవడంతో పంట చేతికొచ్చే సమయంలో సాగునీరు పెట్టలేక నష్టపోతున్నాం. సమృద్ధిగా వర్షాలు పడుతున్నా, అలుగు నిర్మాణం చేపట్టకపోవడంతో నీరు వృధాగా పోతుంది.ప్రాజెక్టు కాలువల పరిస్థితి అధ్వానంగా మారింది. అడుగున లీకేజ్ అవుతూ నీరు వృధాగా పోతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి, అలుగు కు శాశ్వత నిర్మాణం పనులు చేయాలలి. ప్రాజెక్టుపై పంపిన ప్రతిపాదనలను మంజూరు చేసేందుకు ప్రజా ప్రతినిధులు ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలి.



**స్థానిక వెంకటేశ్వర్లు**
**(ఆయుకట్ట రైతు దామరచర్ల)**



### జీవనాధారం కష్టమవుతుంది

కోతకు గురైన ప్రాజెక్టులకు శాశ్వత నిర్మాణాలు చేపట్టకపోవడంతో చేప పిల్లల పెంపక%శీ% కష్టంగా మారింది. ప్రాజెక్టులో వేసిన చేప పిల్లలు వరద వృద్ధికి కొట్టుకుపోవడంతో వాటి మీద ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలకు జీవనోపాధి ఇబ్బందిగా మారింది. ప్రభుత్వం ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసిన అలుగు కోతకు గురవడం తో వాటి పెంపకం చేయలేకపోతున్నాం. ఇప్పటికైనా అలుగు నిర్మాణానికి శాశ్వత చర్యలు చేపట్టి మా మత్స్యకారుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి.



**(పిట్టల ప్రసాద్)**
**(మత్స్యకారుడు, సీతయిగూడెం)**

# ప్రజా అవసరం దోపిడీకి ఊతమిచ్చినట్టా..?

- వెనుక ఏనుగులు వెళ్లిన పర్లేదు.. ముందు చీమలు పోవద్దు
- సామాన్యుల పైనే అందరి పెత్తనం
- పేరు గొప్ప ఊరు దిబ్బగా సంఘాలు
- అక్రమాల ఊబిలో ఉన్న కొందరిపై ఆరోపణలు
- ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు

**కుటుంబ పోషణ నిమిత్తం వ్యాపార సముదాయాలను నిర్మించుకునేందుకు సహజసిద్ధ వనరును వినియోగించు కునేవారు కొందరైతే తిని తినక, ఎండలో వానలో శ్రమించి కూడగట్టుకున్న సొమ్ముతో మల మూత్ర విసర్జన అవసరాలకు మరుగుదొడ్లనో, పక్కా ఇళ్లనో నిర్మించుకుని తమ కుటుంబాలను సమాజంలో గౌరవప్రదమైన పిలుపులో చూడాలనుకునే సామాన్య ప్రజలకు కొందరి స్వార్థ ఆగడాల మూలాన చుక్కెదురవుతుంది. ప్రజలు అవసరాల నిమిత్తం ఉపయోగించుకుంటున్న సహజ వనరు ఇసుకను అక్రమంగా అధికారులు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారంటూ ఆరోపించడం,వారి వృత్తిపై బురద జల్లడం కొద్ది మందికి ఈ మధ్యకాలంలో పరిపాటిగా మారింది. నిజాయితీని విధుల పరంగా నిరూపించు కుంటున్నప్పటికీ ఆగని వెక్కిరింపుపై అసలు కథేంటనే ప్రశ్న సామాన్య ప్రజల్లో కదులుతుంది.**

**ములుగు/నూగూరు వెంకటాపురం/మే5(విజయం న్యూస్):-** గతంలో ఖాళీ స్థలాలు కో కొల్లలుగా దర్శన మిచ్చేవి. అటువంటి స్థలాల్లో ప్రజలు నిత్య కృత్యాలు కొన్నింటిని తీర్చుకునేవారు. ప్రస్తుత కాలంలో స్థలాలు కనుమరుగవుతున్నాయి. ప్రభుత్వాలు సైతం మల విసర్జన వంటి పనులను బహిరంగ ప్రదేశాల్లో చేయకూడదంటూ ఆంక్షలను విధిస్తున్నాయి. ఏజెన్సీ ప్రాంతంలో ఎక్కడ చూసిన ఎక్కువ శాతం కచ్చా ఇల్లు నెలకొన్న పరిస్థితే ఉంది. అటువంటి సామాన్యులందరూ వారి కుటుంబాలను



కూడా సమాజంలో గౌరవప్రదంగా చూడాలనే దృఢ నిశ్చయంతో రోజులో అధిక సమయం శ్రమించి పైసా పైసా కూడగట్టు కుంటున్నారు. ఆ సొమ్ముతో వారి స్తోమతకు తగినట్లుగా గృహ నిర్మాణానికి గోదావరి పాయ నుండి ఇసుకను చాటుమాటుగా తోలకాలు జరుపుకుంటున్నారు. దీన్ని అధికారులు కూడా పట్టీ పట్టనట్లుగా ప్రజల అవసరాలను వ్యతిరేకించ కుండా వ్యవహరించడం కొనసాగుతుంది. కానీ కొందరు కావాలనే తమ స్వార్థాల కోసం అధికారులపై బురద జల్లుతూ సామాన్యులకు ప్రమాదపు ఉచ్చు బిగిస్తున్నారు. అంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతుందంటూ ఆరోపిస్తూ సామాన్యుల అవసరాలను పాత రేస్తున్నారు. పదే పదే అధికారుల విధులను దుయ్యబడుతూ సామాన్యుడికి సంకెళ్లు వేస్తున్నారు. ఈ విధమైన ఆరోపణలతో కాలాన్ని నెట్టుకొస్తున్న వ్యక్తులపై ప్రజానీకం ప్రశ్నల వర్షం గుప్పిస్తున్నారు. ఇసుక సొసైటీలలో జరిగే అక్రమాలను ఎందుకు అడ్డుకోవడం లేదంటూ సామాన్యులు ప్రశ్నిస్తున్నారు. అందులో వాటాయిస్తున్నారా? కమిషన్లు తీసుకొని గమ్మునుంటున్నారా? ప్రభుత్వ భూములను కబ్జా చేసే వారికి కొమ్ము కాయడంలో ఆంతర్యం ఏమిటి? ప్రభుత్వ భూముల్లో వాటాలున్నాయా? భూములను కాజేసేందుకు మొగ్గు చూపుతున్నారా? ఇలాంటి మరెన్నో ప్రశ్నలపై నెటిజెన్లు ఆరా తీస్తున్నారు. కుబేరులు దౌర్జన్యంగా చేస్తున్న ఎన్నో అక్రమ వ్యాపారాలను, భూ కబ్జాలను ప్రశ్నించడం మాని సాదాసీదా ప్రజలపై అజమాయిసి చేయడంపై ఏజెన్సీ వాసులంతా గిల్టీ భావన కనబరుస్తున్నారు. వెనక నుండి ఏనుగులు పోయిన పర్లేదు కానీ ముందు నుండి చీమలు పోవద్దు అనే సంధాన వ్యవహరించడం సరికాదంటూ పలువురు మేధావులు హిత బోధిస్తున్నారు.

## సామాన్యుల పైనే అందరి పెత్తనం

ఆపద వస్తే దేవుని మొక్కే సామాన్యుల పైన మాత్రమే కర్ర పెత్తనం చెలాయించాలను కునే వారే తప్ప ధనికుడి తప్పిదాలను ప్రశ్నించేవారు లేరని సామాన్య ప్రజానీకం విమర్శిస్తుంది. ధనికుడి వద్ద తలొగ్గి ధనం పుచ్చుకునే బాటసారులే సమాజంలో కనిపిస్తున్నారని సగటు మనిషి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. ప్రకృతి సంపదను, ప్రభుత్వ భూములను, చెరువులను మింగేస్తున్నటువంటి కాసుల మూకలపై ఇటువంటి నీతిమంతులు పంజా ఎందుకు విసరడం లేదని సామాన్య లోకం గళ మెత్తుతుంది. ఇకనైనా సామాన్యులపై కర్ర పెత్తనం చేయడం వంటి చేష్టలకు చరమగీతం పాడితేనే సభ్యతని,ప్రజల అవసరాలను తెరపై అవినీతిగా చూపించే వారెవ్వరికైనా మనుగడ ప్రమాదమని మేధావులు అభిప్రాయ పడుతున్నారు.

## పేరు గొప్ప ఊరు దిబ్బగా సంఘాలు

ఏజెన్సీలో గిరిజనులను దోపిడీ చేస్తున్న అక్రమార్కులను వ్యతిరేకించడంలో, అక్రమాలను పాతరేయడంలో ఎవరికి వారే యమునా తీరే అన్నట్లుగా వ్యవహరించే సంఘాలు, సంఘ నాయకులు సామాన్య లోకంపై పిడికిలి బిగించడాన్ని గిరిజన సంఘాలలో ఉండే కొందరు నాయకులే తప్పు పడుతున్నారు. సామాన్య ప్రజల అవసరాలపై హుకూం జారీ చేయడాన్ని ఆదివాసీలు వ్యతిరేకిస్తున్నారు. అక్రమాలు ప్రతి చోట, ప్రతిరోజు నిత్య కృత్యాలుగా మార్చుకున్న వారితో కొందరు సంఘ నాయకులు జత కడుతున్నారనే నేపథ్యంలో ఇటువంటి చిదుగు బొదుగు చిల్లర పనులను బూచిగా చూపిస్తూ పెద్ద మొత్తంలో ఏదో ఆశిస్తున్నారనే భావన ఇప్పటికే ఆదివాసి మేధావులలో మెలుగుతుంది. పాలు తాగుతున్న పిల్లి కళ్ళు మూసుకున్న చందాన వ్యవహరించడంపై ఆ నీతిమంతులను సర్వ సమాజం దుయ్య బడుతుంది. వారి చిట్టా పట్టుమనే కాలం చెల్లిందంటూ సామాన్యులు గుమిగూడి గుసగుస లాడుతున్నారు.

## అక్రమాలలో ఉన్న వారిపై ఆరోపణలు

అక్రమాలు చేసిన వారి అంతు చూస్తామంటూ,ఆ అక్రమాల గుట్టును రట్టు చేస్తామనే సంఘ నాయకులు కొందరు వాటిని అడ్డుపెట్టుకొని అవే అక్రమాలకు పాల్పడినట్లు కొన్ని సంఘాల సభ్యులు ఆరోపిస్తున్నారు. ఆ ఆరోపణలు నిజమనే మాదిరే ముందస్తు ఉరిమిన తీరు ప్రస్తుతం కాన రావట్లేదు. కొన్ని ఉద్యమాలలో న్యాయం పక్షాన నిలబడి భారీ పెద్ద మొత్తంలో ఆ నాయకులు లాభపడినట్లు సమాచారం. మన్యంలోని 'నేల' మీద పైకాన్ని చేజిక్కించుకున్న వారిలో వారే దిట్టలుగా గిరిజనులు చెవులు గొనుక్కుంటున్నారు. ఎవరైనా అధికారి మాట వినకుంటే ఉరమడం, అమాయకులను కరవడం, సులభంగా సొమ్మును కాజేయడంలో సిఫాయిలుగా పేరొందారు.

## ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్టు

అక్రమాలు జరుగుతుంటే అధికారులు కొమ్ము కాసి సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలను తిప్పి కొట్టేందుకు అధికారులు బక్క పలచని సామాన్య ప్రజలపై ప్రతాపం చూపిస్తున్నారు. ఉరుము ఉరిమి మంగళం మీద పడడం అంటే ఇదేనంటూ ఆరోపించే వారిని, అధికారులను సామాన్యుడు సైతం విమర్శిస్తున్నారు. వీరిరువురి వీర ప్రతాపానికి బక్కోడు పోరాడే శక్తి లేక ఆర్థికంగా నష్టపోతున్నాడు. శిక్షింపబడ్డ తప్పు మునుపెన్నడు జరగనిదికాదు. అలాంటిది అధికారులు కూడా హెచ్చరించకుండా బదనం చేయడం సరైనది కాదంటూ ఆవేదన వెలబుచ్చుతున్నారు. ఆరోపణల వెనుక రహస్యం

తరువాయి భాగంలో...

# విద్యుత్ భద్రత వారోత్సవాలు

**తల్లాడ మే05 (విజయం న్యూస్)** వినియోగదారులు విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేందర్ సూచించారు. విద్యుత్ శాఖ భద్రత వారోత్సవాల భాగంగా ఈరోజు తల్లాడ సబ్ డివిజన్ ఆఫీస్ నందు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఇళ్లల్లో బట్టలు ఆరవేసేందుకు జిఐ వైర్ ను వాడి, వాటిపై తడి బట్టలను వేయడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయి, అలా కాకుండా ప్లాస్టిక్ తాడును వాడవల్సిందిగా సూచించారు. ఎలాంటి విద్యుత్ ప్రమాదాలు జరిగిన మీ దగ్గరలో ఉన్నటువంటి విద్యుత్ ఆఫీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే రైతులు మరియు వినియోగదారులు ట్రాన్స్ఫార్మర్ల వద్ద సొంతంగా ఎటువంటి మరమ్మత్తులు చేయకూడదు. విద్యుత్ శాఖ సిబ్బంది లైన్ మాన్ మరియు జూనియర్ లైన్ మాన్ లైన్లో నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దన్నారు. ప్రతి లైన్ మాన్ తప్పనిసరిగా ఇండక్షన్



టెస్టర్లు, ఎర్త్ రాడ్లు మరియు హెల్మెట్లను లైన్లో పనిచేస్తున్నప్పుడు విధిగా ధరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యుత్ సిబ్బంది అందరికీ ఇండక్షన్ టెస్టర్, హెల్మెట్ మరియు ఎర్త్ రాడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అందరూ సిబ్బందితో విద్యుత్ ప్రమాదరహిత సబ్ డివిజన్‌గా కావాలని ప్రతిజ్ఞ చేపించారు. ఈ సమావేశంలో సత్తుపల్లి డివిజనల్ ఇంజనీర్ రాములు, ఏడిఈ ఖాదర్ బాబా, తల్లాడ, కుర్నవల్లి, ఏన్కూరు ఏఈలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న లారీ

- ఇరువురి పరిస్థితి విషమం
- ఆరుగురికి స్వల్ప గాయాలు

**ములుగు/నూగూరు వెంకటాపురం/మే05(విజయం న్యూస్):** వెంకటాపురం మండల పరిధిలోని యోగిత నగర్ గ్రామంలో ప్రయాణికులతో ఆగి ఉన్న ఆటోను శుక్రవారం మధ్యాహ్నం లారీ ఢీ కొట్టింది. ఈ ఘటనలో ఆటోలోని ప్రయాణికులకు తీవ్రంగా



గాయాలయ్యాయి. గాయపడిన వారిని వెంకటాపురం ఏరియా ఆసుపత్రికి అంబులెన్స్ లో తరలించారు. ఇద్దరి పరిస్థితి విషమించడంతో వారిని భద్రాచలం దవఖానాకు బదిలీ చేసినట్లు వైద్యులు తెలిపారు. మిగిలిన ఆరుగురు స్వల్ప గాయాలతో చికిత్స పొందుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సొంత అవసరాల నిమిత్తం ఏటూరునాగారం వెళ్లారు. పని ముగించుకొని స్వగ్రామానికి ఆటోలో వస్తుండగా యోగితా నగర్ వద్ద లారీ డ్రైవర్ నిర్లక్ష్యం, అతివేగం కారణంగా అదుపుతప్పి ప్రమాదం సంభవించినట్లు తెలిపారు. గాయపడిన వారిలో మండలానికి చెందిన వేరువేరు గ్రామాల వారు ఉన్నట్లు తెలుస్తుంది. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని లారీని వెంకటాపురం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పూర్తి విషయాలు తెలియాల్సి ఉంది.

# ప్రపంచ గతిని మార్చిన కారల్ మార్క్స్

- ప్రతి సమస్యకు పరిష్కారం చూపగలిగేది మార్క్సిజమే
- సెమినార్లో సిపిఐ నేత బాగం




(ఖమ్మం-విజయం న్యూస్):

ప్రపంచ గతిని మార్చిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని ఆయన చూపిన మార్గమే అనుసరణీయమని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచం ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపగలిగేది మార్క్సిజం మాత్రమే అన్నారు. మార్క్స్ 205వ జయంతి సందర్భంగా ఎడ్యుకేషన్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో మార్క్సిజం సమాజంపై ప్రభావం అనే అంశంపై శుక్రవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సెమినార్ నిర్వహించారు. సెమినార్కు ముందు మార్క్స్ 205వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఈ సెమినార్కు ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ కారల్ మార్క్స్ శాస్త్రవేత్తగా, తత్వవేత్తగా సమకాలీన పెట్టుబడిదారి సమాజ పోకడలను విశీదకరించాడన్నారు. ప్రపంచ దేశాలలో ముఖ్యంగా పెట్టుబడి దారి దేశాలు సంక్షోభం ఎదుర్కొన్న ప్రతి సారి పరిష్కారం కోసం మార్క్స్ రచించిన దాస్ క్యాపిటల్స్ గ్రంథాన్ని అధ్యయనం చేస్తున్నాయన్నారు. మార్క్సిజం మాత్రమే అసమానతలు లేని సమాజాన్ని సృష్టించ గలుగుతుందన్నారు. మార్క్సిజం ప్రభావమే సమాజంలో పలు మార్పులకు కారణ మైందని నూతన సమాజ ఆవిష్కరణకు దారి చూపిందని హేమంతరావు తెలిపారు. అవినీతి నిర్మూలన, దోపిడీ అంతం మార్క్సిజంతోనే సాధ్యమవుతుందన్నారు. పెట్టుబడిదారి సమాజంలో అవినీతి ప్రజాప్రతి నిధులు కార్యనిర్వహక వర్గానికి చేరుకున్న అనంతరం ప్రజా చైతన్యంతో చివరకు అంతమవుతుందని మార్క్స్ తెలిపారని హేమంతరావు తెలిపారు. ప్రస్తుత భారతదేశంలో అవినీతి, కులం, దోపిడీశక్తుల ప్రభావం పెరిగి పోయిందని ఈ దోపిడీ సమాజం పతనం కాక తప్పదన్నారు. మార్క్స్ చెప్పినట్లు ప్రజా చైతన్యంతోనే మార్పు జరుగుతుందని ప్రజాచైతన్యం దిశగా కృషి జరగాలని హేమంతరావు కోరారు. 21వ శతాబ్దపు మహోన్నత వ్యక్తిగా మార్క్స్ నిలిచాడంటే ఆయన ప్రతిపాదిత సిద్ధాంతం సమాజంపై ఎంతగా ప్రభావం చూపిందో అవగతమవుతుందన్నారు. శింగు నర్సింహారావు అధ్యక్షతన జరిగిన సెమినార్లో జమ్ముల జితేందర్ రెడ్డి, తాటి వెంకటేశ్వరరావు, సిహెచ్ సీతామహాలక్ష్మీ, తోట రామాంజనేయులు పాల్గొన్నారు.

# ప్రచారాల ప్రభుత్వం మొద్దునిద్ర వీడండి

- **తక్షణమే రైతులను ఆదుకోవాలి**
- **మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలు**
- **తక్షణమే తడిచిన ధాన్యం కొనుగోలు చేసి అన్నదాతని ఆదుకోవాలని డిమాండ్**



(కల్లూరు/సత్తుపల్లి-విజయం న్యూస్)

ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వ కాలయాపనతో కొనుగోలు కేంద్రాల్లో అకాలవర్షాలకు తడిచిన ధాన్యాన్ని మాజీమంత్రి, టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు సంభాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు పిసిసి సభ్యులు బైరెడ్డి మనోహర్ రెడ్డితో కలిసి కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ కమిటి నాయకులు పరిశీలించడం జరిగింది. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఆరుగాలం పాటు కష్టపడి పండించిన పంట చేతికొచ్చిన వేళ మంచి గిట్టుబాటు ధరతో ధాన్యాన్ని అమ్మి వ్యవసాయం కోసం చేసిన అప్పులు తీర్చి కుటుంబంతో ఆనందంగా గడపాలనుకొన్న రైతుల ఆశలు అకాలవర్షాలకు అడియాశలు అయ్యాయని, ఇటువంటి పరిస్థితులలో రైతులు భాదతో పుట్టెడుదుఃఖంలో ఉంటే ప్రభుత్వం మొక్కుబడిగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని ముఖ్యమంత్రి కేసిఆర్ రైతులపై కపట ప్రేమ చూపుతూ మొసలి కన్నీరు కారుస్తున్నారని, ఇప్పటికే పంటకోసం తీసుకొన్న వ్యవసాయ రుణాలు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా రైతులను మోసంచేసి నట్టేట ముంచాడని గత 15రోజులుగా కల్లాల్లో ఆరబెట్టిన ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా ప్రభుత్వం, అధికారులు నిర్లక్ష్య ధోరణితో కాలయాపన చేయడం వల్ల అకాలవర్షాల కారణంగా ధాన్యం మొత్తం తడిచిపోయిందని దళారులు ఇదే అదునుగా భావించి ధాన్యంలో భారీగా తరుగు తీయడంతో పాటు కాటా ఖర్చులు కూడా రైతుల నుండి వసూలు చేస్తూ అందినకాడికి దండుకుని రైతుల నడ్డి విరుస్తూ వారిని నిలువుదోపిడి చేస్తున్నారని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. వర్షం ఎప్పుడొస్తుందోనని ఆందోళనతో రైతులు బిక్కు బిక్కుమంటూ నష్టానికైనా సరే ధాన్యం అమ్మకం చేద్దామనుకుంటూ ఉంటే అధికారపార్టీ పెద్దలు మండలాల్లో వారికున్న పలుకుబడితో అధికారులపై ఒత్తిళ్లు తెచ్చి వారిసొంత ధాన్యాన్ని ముందుగా కొనుగోలు చేస్తున్నారనే వార్తలు వస్తున్న నేపథ్యంలో ఇటువంటి చర్యలు ఆపి రైతులకు అండగా ఉండాలని లేకపోతే రైతుల ఆగ్రహానికి గురవ్వాల్సి వస్తుందని హితవుపలికారు. రైతులు పండించిన ప్రతి చివరిగింజ వరకు మంచి గిట్టుబాటు ధరతో కొనుగోలు చేపట్టాలని, అలాగే తడిచిన ధాన్యాన్ని కూడా మంచిధరకు కొనుగోలు చేసి వారిని ఆదుకోవాలని మొక్కజొన్న, మిరప, మామిడి రైతులకు కూడా నష్టపరిహారం అందించి వారికి అండగానిలవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రచారాల ప్రభుత్వం మొద్దునిద్ర వీడి తక్షణమే రైతులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రైతులకు అండగా న్యాయంకోసం పోరాడతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ఎస్సీసెల్ కన్వీనర్ కొండూరు కిరణ్, మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కీసర శ్రీనివాస రెడ్డి, ఎంపిటిసి మాదిరాజు లక్ష్మణరావు, మాజీ ఎంపిపి గోపాలస్వామి, మండల బీసీ సెల్ నాయకులు గుండ్ల పుల్లారావు, మండల ఎస్సీ సెల్ నాయకులు లింగపోగు కృష్ణ, తోట జనార్ధన్, జినుగు భాస్కర్ రావు, తెళ్లురి కృష్ణ, మేకల ప్రసాద్, బొడ్డు కృష్ణ, కల్లేపల్లి రమేష్, పోతురాజు నరేంద్ర, రమేష్ తదతరులు పాల్గొన్నారు.

# మరమగ్గాలకు ఉచిత కరెంటు ఇస్తాం..

**పేదల భూములు గుంజుకుంటే ఖబర్దార్**
**గీత కార్మికుల ప్రమాద బీమా ప్రీమియం చెల్లిస్తాం**
**బునాది గాని కాల్వ పూర్తి చేయకపోవడం ప్రభుత్వ అసమర్థత**
**ఇందిరమ్మ రాజ్యంతోనే రాష్ట్ర భవితవ్యం**

(భువనగిరి/ఖమ్మంప్రతినిధి-విజయం న్యూస్)

కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 24 గంటల విచిత విద్యుత్తు ఇచ్చినట్టుగానే నేత మరమగ్గాలకు కూడా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఉచిత కరెంటు ఇస్తామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ప్రకటించారు. శుక్రవారం పీపుల్స్ మార్చ్ పాదయాత్ర బీబీనగర్ మండలం గొల్లగూడెం, మగ్దుంపల్లి, చిన్న పలుగుతండా, పెద్ద పలుగు తండా, గుర్రాల దండి, భట్టుగూడెం పెద్ద రావులపల్లి గ్రామాల్లో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో పాదయాత్రకు ప్రజలు అడుగడుగున స్వాగతం పలుకుతూ మహిళలు మంగళ హారతులతో వెల్కమ్ చెప్పారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజలను ఉద్దేశించి భట్టి విక్రమార్క ప్రసంగించారు. ప్రజలకు కూడు, గూడు, గుడ్డ అవసరమైనంధున గుడ్డలను తయారు చేయడానికి నేతన్నలను ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటందన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలోనే నూలు వడికే చెరకు ఉందని, కాంగ్రెస్ పార్టీకి నేత అన్నలకు విడదీయని అనుబంధానికి ఇదే సంకేతం అన్నారు. గత ప్రభుత్వాలు పేదలకు పంపిణీ చేసిన భూములను బలవంతంగా గుంజుకుంటే ఖబర్దార్ అని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అధికారంలోకి రావడానికి దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని ఇచ్చిన హామీని విస్మరించి గత ప్రభుత్వాలు దళిత, గిరిజన, బడుగు బలహీన వర్గాలకు పంపిణీ చేసిన అసైన్డ్ భూములను బలవంతంగా గుంజుకుంటున్న కేసీఆర్ ప్రభుత్వానికి పేదల ఉసురు తప్పనిసరిగా తగులుతుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలో ఉన్న మిగులు భూములు అన్నింటిని పేదలకు పంచుతామని, అసైన్డ్ కమిటీలను తిరిగి పునరుద్ధరణ చేస్తామని ప్రకటించారు. గీత కార్మికులు తాటి చెట్లు ప్రతిరోజు ఎక్కి, దిగడం వారికి పునర్జన్మనేని, ఇంతటి ప్రమాదకరమైన వృత్తిని కొనసాగిస్తున్న గీత కార్మికుల శ్రేయస్సు కోసం ఈ ప్రభుత్వం ఏమీ చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గీత కార్మికులకు ప్రమాద బీమా ప్రీమియం డబ్బులని ప్రభుత్వం పూర్తిగా చెల్లించి తాటి చెట్టు పైనుంచి పడిన కార్మికులకు ప్రమాద బీమా వర్తించే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గొల్ల,కురుమలకు పంపిణీ చేస్తున్న గొర్ల పథకం అవినీతి మయంగా మారిందని లబ్ధిదారులు తనతో చెబుతున్నట్లు వెల్లడించారు. వేల మంది లబ్ధిదారులు డీడీలు కట్టి ఏడాది దాటినప్పటికీ ప్రభుత్వం గొర్రెలను పంపిణీ చేయడం లేదని వివరించారు.కొలువులు రాకుండా నిరుద్యోగులను మోసం చేస్తూ కేసీఆర్ ప్రభుత్వం దుర్మార్గపు పాలన కొనసాగిస్తున్నదని నిప్పులు చెరిగారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉన్న కాలంలో బునాది గాని కాలువ పనులు మొదలుపెట్టినప్పటికీ ఇప్పటివరకు ప్రభుత్వం పూర్తి చేయకపోవడం అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. బునాది అని కాల్వ విస్తరణ పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పరిపాలనలో తెలంగాణ ఆగమైపోయిందని అన్నారు. నాలుగు కోట్ల మంది



చెందాల్సిన సంపద కేసీఆర్ కుటుంబంలో నలుగురు మాత్రమే దోపిడీ చేస్తున్నారని విమర్శించారు. 2023 -24 ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చి ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడానికి విద్యార్థిలోక నడుం బిగించిందని వివరించారు. తెలంగాణ ప్రజల సంపద నాలుగు కోట్ల మందికి చెందకుండా దోపిడీ చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపడం త్వరలోనే ఉందని వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్యం తోనే రాష్ట్ర భవితవ్యం ఉంటుందని అన్నారు.